సుల్తానాబాద్ : దాసరి పుష్పలతారెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్ :మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

సుల్తానాబాద్ రూరల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

అభివృద్ధి ప్రదాత దాసరిని గెలిపించండి

పెద్దపల్లి : దాసరి మమతారెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

- గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

పెద్దపల్లి, అక్టోబర్30: పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి ప్రజలకు కోరారు. పట్టణంలోని 9, 25వ వార్డుల్లో గడప గడపకూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందించారు. పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేసిన దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు చైర్ పర్సన్‌కు మంగళహారతితో స్వాగతం పలికారు. వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించి పనుల చేయించిందుకు చైర్ పర్సన్‌ను సన్మానించారు. 19వ వార్డులో బెక్కం అంజమ్మ తనయుడు బెక్కం ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకల కల్పనా రమేష్, నాయకులు నటరాజ్, అజార్, అనిల్, శోభ, లావణ్య, శిరీష, రమ, హసీనా, గట్టమ్మ, స్వరూప, కుక్క కనకరాజు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 30: పట్టణంలోని మూడో వార్డు పరిధిలోని శ్రీరామ సాగర్ కెనాల్ కాల్వగట్టు, శాంతినగర్ ఏరియాల్లో కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తూ సంక్షేమ పథకాలను వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ఇక్కడ నాయకులు షేక్ ఇమామ్ అలీ, దేవేందర్, పులి వెంకటేశ్వర్ రెడ్డి, ఎరగంటి శ్రీను, కుక్క మల్లేశ్, నవీన్, తాజ్, అనిత, స్నేహలత, నూర్‌బీ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, అక్టోబర్ 30 : గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసి చూపారని, మరింత అభివృద్ధి కావాలంటే మనోహర్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని దాసరి పుష్పలతారెడ్డి అన్నారు. కోరారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి సుగ్లాంపల్లిలో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పుష్పలతారెడ్డి, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్ మాట్లాడారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రచారంలో నాయకులు ముత్యం రమేశ్, పారుపెల్లి గుణపతి, కౌన్సిలర్లు పసెల్ల మమతసంపత్, పారుపెల్లి జ్ఞానేశ్వరి, అనుమాల అరుణబాపురావు, రెవెల్లి తిరుపతి, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, గొట్టం మహేశ్, తిప్పారపు దయాకర్, ఎల్‌రావు, పాపాని సురేశ్, సాజిద్, డాక్టర్ కలీం,గెల్లు ముత్యాలు, గెల్లు మనోహర్, వాహిద్, రఫిక్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్29: పెద్దపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి కోరారు. కాల్వశ్రీరాంపూర్ , తారుపల్లి, కూనారం, మంగపేట, గంగారం, వెన్నంపల్లి లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి రాజమల్లు, జెట్టి దేవేందర్, కదురు మానస సతీశ్, నాయకులు ఎల్కపెల్లి చంద్రయ్య, కొట్టె సమ్మయ్య, కొట్టె రవీందర్ , కుంభం రాజు, బోట్కు రవీందర్, తొట్ల శ్రీనివాస్, కరబూజ శ్రీనివాస్, సదానందం, ముస్కు శ్రీనివాస్, తిరుపతి, కూస సతీశ్, హుస్సేన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 30: మండలంలోని కనుకుల, మారుతీనగర్, అల్లీపూర్‌లో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, సర్పంచులు పోలు అంజయ్య, వసంత-మోహన్‌రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గరి గంటి కుమార్‌బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మ రాజేశం, నాయకులు మైలారం నారాయణ,పసెల్ల రమేశ్, సాయిలు, వడ్లకొండ ఎల్లస్వామి, శ్రీధర్‌రెడ్డి, ప్రశాంత్, నరేశ్, మీస శ్రీనివాస్, లింగయ్య, వెంకటేశ్, నిశాంత్ ఉన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, అక్టోబర్ 30 : కుమ్మరికుంట, పెద్దాపూర్, నాగులపల్లిలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పెద్దపల్లి సత్య సాగర్, సూరిశెట్టి రాజేశం, నాయకులు తొగరు శ్రీని వాస్, పూరెల్లి గంగయ్య, లక్కాకుల శ్రీనివాస్, నల్లతీగల సతీశ్, కంకణాల వెంకటేశ్, జేకే శేఖర్‌యాదవ్, కల్లెపెల్లి అంజయ్య, సంకెండ్ల లక్ష్మణ్, ఉయ్యాల వెంకటేశ్, మద్దెల నరేశ్, దాడి నాగరాజు, ఎక్కిరాల వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా దాసరిని గెలిపించండి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 30: మండలంలోని అందుగులపల్లి, అప్పన్నపేట, రాగినేడు, బొంపల్లితో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటేనే రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చీకటి స్వరూప పోచాలు, ఎంపీటీసీ పందిల్ల లక్ష్మణ్, నాయకులు కారె శ్రీనివాస్ యాదవ్, దామ సదయ్య, గుర్రాల వీరేశం, నవీన్‌రెడ్డి, బండారి భూమయ్య, మొల్మూరి విజయారావు, బోండ్ల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, రాపెల్లి శ్రీనివాస్, రామ్‌లక్ష్మణ్, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జూలపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్ : మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

పెద్దపల్లి రూరల్ : మ్యానిఫెస్టోను కరపత్రం అందజేస్తున్ననాయకులు

మానవత్వం చాటుకున్న ఎంపీపీ

సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్ 30: మండలంలోని కనుకుల ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాతులను ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు దవాఖానకు తరలించి మానవత్వం చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఓదెల మండలం కనగర్తికి చెందిన మొగిళి బీరయ్య భార్య అర్చనతో కలిసి కూతురు శ్రీనిత్యను సుల్తానాబాద్ లోని మహాత్మాజ్యోబా పూలే హాస్టల్ చేర్పించేందుకు బైక్ వెళ్తుండగా కనుకుల ఎక్స్ రోడ్డు వద్ద కదంబాపూర్ నుంచి అల్లీపూర్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో అర్చన, శ్రీనిత్యలకు గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు స్పందించి బాధితులను కారులో సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వారు కరీంనగర్ వెళ్లారు. వారి వెంట ఏఎంసీ డైరెక్టర్ వడ్కాపూర్ ఆంజనేయులు ఉన్నారు.

గురువులను గౌరవించాలి

సుల్తానాబాద్, అక్టోబర్ 30 : విద్యార్థులు గురువుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి జీఎస్ఎల్ ప్రియాంక అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా అడుగులు వేస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూసారపు బాలకిషన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపీపీ శ్యాంప్రసాద్, ఏజిపి మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రభాకర్, అధ్యాపకులు దేవేందర్, మెహరాజ్, సునీల్, హేమలత, అరుణ, విద్యార్థులు తదితరులున్నారు.

టమాటల లారీ బోల్తా

సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్30: చిన్నకల్వల హుస్సేని మియా బ్రిడ్జి సమీపంలో డివైడర్‌ను ఢీకొని టమాటల లారీ బోల్తా పడింది. కరీంనగర్ నుంచి గోదావరిఖనికి టమాటల లోడుతో వెళ్తున్న లారీ చిన్నకల్వల బ్రిడ్జి సమీపంలో సోమవారం తెల్లవార్జుమున డివైడర్‌ను ఢీకొన్నడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డైవర్ రమేశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సర్పంచ్ ఎరుకొండ రమేశ్‌తో పాటు పోలీస్ రాజు సహాయక చర్యలను చేపట్టారు.

ఆర్థిక సాయం అందజేత

ఓదెల, అక్టోబర్ 30: ఓదెలకు చెందిన బూర రామ చంద్రం కుటుంబానికి చిన్ననాటి మిత్రులు సోమవారం రూ.10వేలు అందించారు. రామచంద్రం తల్లి చంద్రమ్మ అనారోగ్యంతో మరణించగా, 1994-95 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు సాయమందించారు. ఇక్కడ మిత్రులు చింతం వెంకటస్వామి, కనికిరెడ్డి సురేశ్, నాగపూరి పైడిరాజు, మంద ఆశాలు, బ్రాహ్మండ్లపల్లి రవీంద్రాచారి, ఎంబాడి కుమార్, మాచర్ల తిరుపతి ఉన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

పతకాలు సాధించిన విద్యార్థులు

ఓదెల, అక్టోబర్ 30: ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఎంసీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. రామగుండంలోని ఎన్‌టీపీసీలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల లో ఓదెలకు చెందిన విద్యార్థులు చందన (స్వర్ణం), శరణ్య(వెండి) పతకాలు సాధించారు. వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.